గుమ్మచీడివలస రహదారి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో గల గుమ్మ పంచాయతీ కేంద్రం నుంచి చీడివలస గ్రామం వరకు రహదారి నిర్మాణానికి విజయనగర జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారీ దొన్ను దొర శుక్రవారం ప్రారంభించారు. 14 కిలోమీటర్లు గాను సుమారు 10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు ఈ రహదారి వల్ల ఎనిమిది గ్రామాలు గిరిజనులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ రహదారి నిర్మాణం తొందరగా పూర్తి చేయాలని గుత్తేదారునికి ఆదేశించారు. ఇలా కూటమి ప్రభుత్వంలో అనేక రహదారులు మంజురవుతాయని ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మ సర్పంచ్, అనంతగిరి తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

కామ్రేడ్ బన్నీన మల్లయ్య సేవలు మరువలేనివి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-కొయ్యూరు : గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కుల కోసం అంకితభావంతో పోరాటాలు చేసిన మహోన్నతమైన వ్యక్తి కామ్రేడ్ బన్నీని మల్లయ్య అని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అభివర్ణించారు. శుక్రవారం కొయ్యూరు మండలం అంతాడ పంచాయతీ కొత్తపల్లి గ్రామంలో కామ్రేడ్ స్వర్గీయ బన్నీన మల్లయ్య 18వ వర్ధంతి కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి ఉల్లి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బాలేపల్లి వెంకటరమణ పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో మేకా సూరిబాబుతో కలసిఅనేక భూ పోరాటాల్లోను గిరిజన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసిన గిరిజన ప్రాంతం ముద్దుబిడ్డ కామ్రేడ్ బన్నీన మల్లయ్య అని పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటాలు నేటి తరం మరచిపోకూడదని అన్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని వారుఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో నేటికీ అనేక పల్లెలకు సరైన రహదారి సౌకర్యాలు లేక డోలుమెతలతో ప్రయాణాలు సాగించాల్సిన దుస్థితి గిరిజనులకు ఎదురైందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రహదారు లు మంచినీటి విద్య వైద్యం సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఇరవాడ దేముదు, అల్లూరి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వియ్యపు నానాజీ, అంతాడ సర్పంచ్ సుర్ల చంద్రరావు, రావణా పల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి, అనకాపల్లి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మేక సత్యనారాయణ, మాజీ సర్పంచులు కుడుముల రాజు, గుమ్మా రాంబాబు, అల్లూరి జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు రీముల చంద్ర రావు, సిపిఐ సహాయ కార్యదర్శి కస్తూరి రమేష్, మండల సహాయ కార్యదర్శి ఉల్లి విజయ్ కుమార్, మండల కార్యవర్గ సభ్యులు మాదల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 53 అర్జీలు

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 63 అర్జీలు అందాయి. వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డి. ఆర్. ఓ.కె.పద్మలత అర్జీలను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, భూ సమస్యలు, రహదారులు, ప్రధాన మంత్రి జన్ మన్ ఇళ్లు మంజూరు, గృ హ నిర్మాణాల బిల్లులు చెల్లింపులు కోసం వినతులు పెదబయలు మండలం ఇంజరి గ్రామ పంచాయతీ జమధంగి, బంగారం కొండ గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పంతాల జాన్ బాబు, పంతాల కోటేశ్వరరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం శరభన్న పాలెం పంచాయతీ దద్దుగుల, శరమండ గ్రామస్తులు కె. చిన్నారావు, జి. బంగారు తదితర తొమ్మిది మంది ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అందాయ్ని. పెదబయలు మండలం గోమంగి పంచాయతీ పంగళము, సంపంగిబంద గ్రామాలకు రోడ్లు నిర్మించాలని వి. జగదీష్, ఎస్. రమేష్ వినతి పత్రం సమర్పించారు. జి.కె. వీధి మండలం జి.కె. వీధి పంచాయతీ లంకపాకలు గ్రామస్తులు 15 కిలో మీటర్లు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవలసి వస్తోందని గ్రామంలో మినీ డిపో ఏర్పాటు చేయాలని గెల్లిలి రఘునాధ్, కొర్రా రాంబాబు వినతి పత్రం సమర్పించారు.పాడేరు మండలం మినుములూరు పంచాయతీ గాలిపాడు, బొర్రగొంది, కాంగెడ్డ గ్రామస్తులు కొర్రా బుజ్జిబాబు, కె.సన్యాసిరావు తదితరులు ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో ఇళ్ల పునాదులు నిర్మించామని పునాదు బిల్లులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాషా, డిసిహెచ్ఎస్ డా.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 12వ తేదీన గిరిజన మ్యూజియం గిరి గ్రామదర్శిని మూసివేత

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ వెల్లడి

విశాలాంధ్ర-అరకులోయ : ఈనెల 12వ తేదీన పరిపాలన పరమైన కారణాల వలన గిరిజన మ్యూజియం, పెదలబుడు గిరి గ్రామదర్శిని పర్యాటక కేంద్రాలను మూసివేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గిరిజన మ్యూజియం, గిరి గ్రామదర్శిని నిర్వహణ కారణాల వలన పర్యాటకులకు ప్రవేశం రద్దు చేయాలని మ్యూజియం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 13వ తేదీన తిరిగి పున: ప్రారంభిస్తామని తెలిపారు. మ్యూజియం అధికారులకు, గిరి గ్రామదర్శిని అధికారులకు పర్యాటకులు సహకరించాలని కోరారు. మ్యూజియం, గిరి గ్రామదర్శిని ప్రవేశం రద్దును పర్యాటకులు గమనించాలని కోరారు.

చలి తీవ్రతతో గజగజలాడుతున్న గిరిజనులు

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మన్య ప్రాంతంలోని చలి తీవ్రత ఎక్కువ ఉండడంతో గిరిజనులు గజగజలాడుతున్నారు. ఉదయం 10 గంటల వరకు మంచు పొగ కమ్ముకునే ఉంటుంది. 11:00 ఒంటి గంట మధ్య భానుడి కిరణాలు పడుతున్న చల్లటి చలిగాలు వీ స్తూనే ఉంటున్నాయి. మధ్యాహ్నం పూట ద్విచక్ర వాహనదారుడు ప్రయాణించాలన్న స్వెట్ట ర్లు, మంకీ క్యాపులు ధరించుకొని ముసుగుతోనే ప్రయాణించే పరిస్థితి ఉంది. మరల మూడు గంటల నుండి చల్లగాలు వీస్తూ చలి తీవ్రత పెరుగుతుంది. వృద్ధులు, చిన్న పిల్లలు చలి తీవ్రతను తట్టుకునేందుకు ధరించుకొన్న దుస్తులు 24 గంటలు ధరించి చలి మంటలు కాస్తూ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఏజెన్సీ ప్రాంతంలో చలి తీవ్రత అధికంగా ఉండడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో భయాందోళన చెందుతున్నారు. ఏదేమైనప్పటికీ ఈ ఏడాది మన్య ప్రాంతం ఎముకలు కొరికే చలితో గిరిజనులు అవస్థలు పడుతున్నారనడం అని చెప్పక తప్పదు.

అరుకు సంతలో సుమారు 20 లక్షలు చోరీ

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలో అరుకు సంతలో దొంగలు భీభత్సాన్ని సృష్టించారు. వ్యాపారులను బెదిరించి సుమారు 20 లక్షలు నగదును దొంగలు అపహరించిన సంఘటన దీనికి సంబంధించి స్థానిక ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలా నికి చెందిన కాపుగంటి రామచంద్రరావు అనే వ్యాపారుడు తన సహచరులతో కలిసి కాఫీ పంట కొనుగోలుకు ఉదయం ఆరు గంటలకు అద్దెకు తీసుకున్న గోడౌన్లో ఉండగా గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు వారి వద్దకెళ్లి బెదిరించి రెండు బ్యాగులను లాక్కొని పారిపోయారని చెప్పారు. బ్యాగుల్లో రూ.19 లక్షల.76వేల 300లు దొంగలు అపహరించుకు పోయారని ఎస్ఐ తెలిపారు. బాధిత వ్యాపారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి జిల్లా ఎస్పీ ఉత్తర్వులతో మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన విలేకరులకు తెలిపారు.

న్యాయమూర్తుల పర్యటన నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-అనంతగిరి : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తులు పర్యటన నిమిత్తం అనంతగిరి మండల పర్యాటక ప్రాంతాల కార్యదర్శులు బొర్రా గుహలు సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అనంతగిరి ఎంపీడీవో ఏవివి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గుహలు ప్రాంతానికి పర్యటించి ఈనెల 12వ తేదీన న్యాయమూర్తుల పర్యటన ఉన్నందున ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలు పరిసర ప్రాంతాలు ఎక్కడ కూడా అపరిశుభ్రంగా లేకుండా చూడాలని బొర్రా పంచాయతీ కార్యదర్శి కి, అప్రమత్తం చేశామని తెలిపారు అదేవిధంగా బొర్రా గుహలు టూరిజం శాఖ మేనేజర్ తో ప్రత్యేక సమావేశం అయ్యి న్యాయమూర్తుల పర్యటనలో ఏవిధమైన లోటుపాటులు ఉండకూడదని అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేశారని తెలియజేశారు. అలాగే అరకు నుంచి రహదారి మార్గంలో న్యాయమూర్తులు అనంతగిరి మండల కాఫీ తోటలు మీదుగా వస్తున్నందున పారిశుధ్య పనులు పూర్తి చేయాలని ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించామని తెలిపారు. ఈ పర్యటనలో బొర్రా పంచాయతీ నిన్నుమామిడి వలస గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మెనూ ప్రకారం పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పోషక పదార్థాలు అందించాలని కార్యకర్తకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి లాలం సీతయ్య, పంచాయతీ కార్యదర్శి ధర్మ, సచివాల సిబ్బంది, బొర్రా గుహలు మేనేజర్ గౌరీ శంకర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి జామల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అంబేద్కర్ కాలనీలో ఇటీవల మరణించిన అల్లాడి కల్యాణి కుటుంబానికి అర్థక సహాయంగా జామల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు 3000 రూపాయలు అర్థక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వినలిన మండలాల్లో ఏనిరుపేద చనిపోయిన జమాల్ ఖాన్ ముందు ఉండి సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, అనంటి శ్రీను.ముత్యాల శంకర్.ముత్యాల జలబాబు. పోరోహితులు మల్ల శేఖర్ శాస్త్రి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన సీపీఐ బృందం

విశాలాంధ్ర-ఎటపాక: ఎటపాక సీఐ నీ ఎటపాక సీపీఐ బృందం మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సంధర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, మండల కార్యదర్శి ఎలిశాలా నాగరాజు, ఎంపీటీసీ కంటె రాజు, డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము శాలువాతో సత్కరించి, పుష్పం గుచ్చం అందజేశారు. మండలంలో శాంతి భద్రతలు పటిష్టంగా చేపట్టాలని కోరారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు మారేడుమిల్లి, రంపచోడవరం, ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. 7989138129, 7386603589

పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - బెలగాం : గ్రామాల్లో పేదలకు 3.సెంట్లు ఇంటి స్థలం, ఇళ్ళు నిర్మాణం పూర్తి కొరకు రూ 5లక్షలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు డిమాండ్ చేశారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2.సెంట్లు ఇళ్ల స్థలం పేదలకు ఇవ్వాలని, ఇల్లు నిర్మాణం పూర్తి కోసం రూ.5లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సె%శీ%ట్లు పట్టణాలలో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణానికి దూరంగా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించడం వలన చాలామంది పేదలు స్థలాల పట్ల శ్రద్ధ చూపలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆనాడే వైసిపి ప్రభుత్వా నికి చెప్పినప్పటికీ, ఖాతరు చేయకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళిందని కాకి లెక్కలతో 32 లక్షలు మందికి పట్టాలిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సముఖం చూపలేదని అన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ.1,80,000 మాత్రమే ప్రకటించారని, ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి కావడం లేదని పేదలు ఎవరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదని వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి అదే విధంగా హామీ ఇస్తూ ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని ఇంటి స్థలాల కేటాయింపువట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమే అయినప్పటికీ, సిమెంటు ఇటుక, ఇసుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగాయి కాబట్టి రూ.5 లక్షల రూపాయలు పెంచి గృహ నిర్మాణం నకు సహాయం చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఇల్లు నిర్మాణానికి సిమెంటు, ఇసుక, ఇనుము, కంకర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని ఇళ్ల స్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో గ్రామాల్లో నివాసయోగ్యంగా గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లేఔట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని రోడ్లు, విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజీ, నీటిపారుదల వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటికే పూర్తయిన "టిడ్కో" ఇళ్లలను లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, గరుగుబిల్లి సూరయ్య, ఈదుబిల్లి వెంకటనాయుడు, కూరంగి గోపినాయుడు జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

బూర్జ సచివాలయాన్ని ఈఓపిఆర్డీ సందర్శన

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని బూర్జ గ్రామ సచివాలయాన్ని మండల పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ శుక్రవారంనాడు సందర్శించారు. సర్పంచితోను, కార్యదర్శితో సచివాలయ సిబ్బందితో గ్రామములో పారిశుధ్యంపై సమీక్షించారు. మద్రాపు వీధిలో టాప్స్ లీకేజీ కారణంగా రోడ్డు మీద నీరు నిల్వ ఉండిపోతున్నందున టాప్లు మార్చాలని సర్పంచ్ కు చెప్పి రోడ్డుమీదున్న బురదను తొలగించినట్లు తెలిపారు.గ్రామంలో రోడ్లపై పశువులు కట్టడాన్ని నిరోధించాలని, దీనిపై దండోరా రూపంలో మొదట తెలియజేయాలన్నారు. కట్టిన వారికి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చూడాలన్నారు.

మన్యంలో అంగన్వాడీ కేంద్ర నిర్వహణ బేష్ : ఎంపీడీవో

విశాలాంధ్ర-సీతంపేట : మండలం దారపాడు పంచాయతీలో రామనగరం కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంను ఎంపీడీవో గీతాంజలి శుక్రవారం సందర్శించడం జరిగింది. పిల్లలకు పోషకాహారం అందించడంలో న్యూట్రిషన్ గార్డెన్ నిర్వహిస్తున్నటువంటి అంగన్వాడీ టీచర్ నిమ్మక రాజేశ్వరిని అభినందించడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రం నిర్వహణ చాలా బాగుందని తెలిపారు. పిల్లలు ఆంగ్ల అక్షరాలను చక్కగా గుర్తించారు. దారపాడు సర్పంచ్ సుందరమ్మ, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష, వెల్ఫేర్ అసిస్టెంట్ దుర్గమ్మ పాల్గొన్నారు.

ఏకలవ్య నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ఐటిడిఎ పిఓ అశుతోష్ శ్రీవాస్తవ

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణ పనులను శుక్రవారం పీఓ పరిశీలించారు. పనులలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన జరగాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత సమయానికి ముందే పూర్తికావాలని సూచించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ అధికారితో పాటు డి.డి. ట్రైబల్ వెల్ఫేర్, డి.ఇ.ఇ. భద్రగిరి, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

మన్యం మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : శుక్రవారం గుమ్మలక్ష్మీపురం హెచ్ గ్రౌండ్‌లో జరిగిన మన్యం మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు వివిధ ప్రాంతాలు నుండి సీనియర్ క్రీడాకారులు వివిధ ఏజ్ గ్రూపులవారు మహిళలు, పురుషులు(30 నుండి 100 సంవత్సరాలు) హాజరయ్యారు. ముఖ్య అతిధిగా ఎలివిన్‌పేట సబ్ ఇన్స్పెక్టర్ బి.శివప్రసాద్, ఎమ్మెల్యే సలహాదారులు ఐనా ఎ.సన్యాసినాయుడు మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, సెక్రటరీ పి.చంద్రమోహన్, ఎ.అరుణకుమారి ట్రెజరర్ కురుపాం నియోజవర్గపు వ్యాయామ ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారు. గెలుపొందిన విజేతలకు ఎస్ఐ బహుమతులు అందిజేశారు సుమారుగా 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

గుమ్మడి గెడ్డ గేటు మరమ్మతులు పూర్తి చేస్తాం

ఇరిగేషన్ డిఈఈ రవికుమార్

విశాలాంధ్ర-కురుపాం : గుమ్మిడిగెడ్డ ఆనకట్ట యొక్క గెడ్డ వైపు ఉన్న తలుపు(స్కవర్ స్లుయిస్ గేటు)ఆపరేట్ చేస్తుండగా ఉడిపోయిందని, వాటికి మరామ్మతులు చేసి త్వరలో సాగునీరు అందిస్తామని నీటి పారుదల ఉప విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ డి.రవికుమార్ తెలిపారు. ఈనెల 4వ తేదీన ప్రజాశక్తి పత్రికలో వచ్చిన వృధాగా పోతున్న సాగు నీరు... కూలిన గుమ్మిడిగెడ్డ ఆనకట్ట తలుపు అనే వార్తకు ఆయన స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కురుపాం మండలం గుమ్మిడిగెడ్డ ఆనకట్ట యొక్క తలుపు ఉడిపోవడంతో నీరు వృధాగా గెడ్డలోకి కలిసిపోతుందని అన్నారు. ఈ విషయమై నీటిపారుదల ఉపవిభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రానున్న 15 దినాలలో అంచనాలను పై అధికారులకు సమర్పించడం జరుగుతుందని ఆయన వివరించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు దేవాలయ అధికారులు వేద పండితులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుండే తరలివచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సీతంపేట పోలీసు వారు భక్తులకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ రాంబాబు మరియు రెడ్డప్ప, ఆలయ అర్చకులు గౌతం, సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనం డిడిగా కృష్ణవేణి బాధ్యతలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ కార్యాలయ డిడి విభాగం నూతనంగా డిడిగా కృష్ణవేణి బాధ్యతలు తీసుకొన్న సందర్భంగా శుక్రవారం పలువురు గిరిజన సంఘ నాయకులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో పల్ల సురేష్, ఆరిక చంద్రశేఖర్, దుక్క సీతారాం, త్రినాధ్, వెంకటరమణ, గౌతమ్ తదితరులు వున్నారు.

పిడిఎఫ్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-బలిజిపేట : మండలం జనార్ధనవలస

గ్రామం వద్ద పిడిఎస్ బియ్యమును పట్టుకోవడం జరిగినదని బలిజిపేట సిఎస్‌డి టి.రమేష్‌బాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగర మండలం విజయనగరం జిల్లా లక్ష్మం పేట గ్రామమునకు చెందిన అవు చిన్నమనాయుడు వద్ద వెహికల్ నెంబర్ 35×88 24 వాహనంలో అక్షరాల 2300 కేజీలు బియ్యమును పట్టుకోవడం జరిగింది అని శ్రీకాకుళం జిల్లాకు చెందిన విజిలెన్స్ అధికారి రామమోహన్ తెలిపారు.

671 కేజీల గంజాయి పట్టివేత

ఆరుగురు అరెస్ట్... రెండు వాహనాలు సీజ్ : ఎస్పీ మాధవరెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-సాలూరు : పాచిపెంట మండలం వేటగానివలస కూడలిలో శుక్రవారం ఉదయం రెండు బొలేరా వాహనాలతో తరలిస్తున్న 671 కేజీల గంజాయిని పట్టుకొని, ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు రెండు వాహనాలను సీజ్ చేశామని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం సాలూరు రూరల్ పోలీస్ స్టేషనులో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు.అరుకు నుండి సాలూరు వైపు OD10P5913, AP39AE9526, నంబర్లుగల బొలోరా వాహనాలు ప్రయాణిస్తుండగా మాతుమూరు శివారులో పాచిపెంట పోలీసులు తనిఖీ నిర్వహించడాన్ని ముందుగా గమనించిన గంజాయి రవాణాదారులు బొలేరా ఆపి పారిపోయారు. పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా రెండు వాహనాలను, ఆరుగురు వ్యక్తులను పట్టుకొన్నారని తెలిపారు.గంజాయి రవాణా దారులలో ఇద్దరు వ్యక్తులు తప్పించుకొని పారిపోయారని వెల్లడించారు. పట్టుబడిన నిందితులు సెస లక్ష్మీకాంత్, బత్తోరం కమెండో, తంగుల విశ్వనాథ్,ఖిల్లో వినోద్,బురిడికృష్ణ,కొర్ర దంబురు లను మీడియా ముందు ప్రవేశపెట్టారు. రాజు, సోమనాథ్‌లు తప్పించుకున్నారని తెలిపారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి ఆరు సెల్‌ఫోన్ లు,300 ప్యాకెట్‌లలో గంజాయిని, రెండు బొలేరా వాహనాలను స్వాధీన పరుచుకున్నామని తెలియజేశారు. పట్టుబడిన గంజాయి విలువ 33.50 లక్షలు ఉంటుందన్నారు. గంజాయి అక్రమ రవాణాలో ఎవరెవరి ప్రమేయం ఉన్నదో కేసు దర్యాప్తులో తెలుస్తుందన్నారు. గంజాయి సరఫరా చేసే వారి వివరాలతో పాటు వినియోగించే వారి వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తామన్నారు.ప్రజలు కూడా తమకు సహకరించాలని,ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు ఇవ్వాలని కోరారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ అంకితా సురానా, రూరల్ సిఐ రామకృష్ణ, ఎస్సై నరసింహమూర్తి, పాచిపెంట ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక దుర్గాచెట్టు శ్రీ విద్య సర్వమంగళ దేవి పీఠ ప్రాంగణంలో గల శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠఏకాదశి పూజలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా శ్రీవారి తిరుప్పావై సేవానంతరం ఉత్తర ద్వార దర్శనం ప్రారంభించారు. సాయంత్రం శ్రీవారి పల్లకి సేవ చేపట్టారు. ఈనెల 13వ తేది వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని శ్రీవిద్య సర్వ మంగళాదేవి పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదసు యాజీ తెలిపారు.అలాగే స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గోశాలను ప్రారంభించిన ఎంపీపీ బొంగు సురేష్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల పరిధిలో గల బిజెపురం, బొమ్మిక గ్రామాలలో నూతనంగా నిర్మించబడిన గోశాలలను మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అందులో భాగంగా పాడి పశువుల ఆవాసయోగ్యం కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 1,85,000 రూపాయల వ్యయంతో గోశాలను నిర్మించడం జరిగిందని లబ్ధిదారులు వీటిని సక్రమంగా వినియోగించుకునేలా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంబంగి రమేష్, ఎపిఓ కలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, మండల టిడిపి కన్వీనర్ పళ్ళ రాంబాబు, రావాడ ఒట్టిగడ్డ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు, సర్పంచులు, కూటమి నాయకులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు

వ్యాధుల వ్యాప్తి లక్షణాలు గుర్తించి వెంటనే సమాచారం అందించాలి

వైద్యాధికారి పి రాంబాబు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : గ్రామంలో వ్యాధుల వ్యాప్తి లక్షణాలు గుర్తించి తక్షణమే వైద్య సిబ్బందికి, ఆరోగ్య కేంద్రాలకు తక్షణమే సమాచారం అందించాలని దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రాంబాబు చెప్పారు. పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా ఆ గ్రామంలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల ఇంటింటికి వెళ్లి వైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 45 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొనగా వారికి రక్త పరీక్షలుతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం శీతకాలం కావడంతో చలి మంచుతో పాటు చల్లగాలిఎక్కువగా వీ స్తుందని, దీని కారణంగా జలుబు, దగ్గు వంటి లక్షణాలు వస్తాయని చెప్పారు. వీటి పై ఎవరు భయభ్రాంతులకు గురికావలసిన అవసరం లేదని, సాదరణ మందులు వాడితే సరిపోతుందని ఆయన సూచించారు. గ్రామంలో ఎటువంటి వ్యాధులు వచ్చిన తక్షణమే తమ సిబ్బందికి తెలియజేస్తే వైద్య సిబ్బంది గ్రామంలో సందర్శించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ ఎస్. స్వామి, ఏఎన్ఎం కిరణ్ మై ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రధానమంత్రి ఇంటర్ షిప్ ప్రోగ్రాంకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి కృష్ణ చైతన్య తెలిపారు. ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారారాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైంది అని దేశవ్యాప్తంగా యువత ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు మోదీ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యవరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ చేయాలను కునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి. ఇంటర్న్షిప్ స్కీముకు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ఐటిఐ నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బిఎ బిఎస్సి బీకాం బి సి ఏ బి బి ఏ, బీఫార్మసీ వంటి డిగ్రీని కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్‌లో నమోదు చేసుకోవాలి అని కోరారు. పీఎం ఇంటర్ షిప్ వెబ్సైట్ ద్వారా ఈఇంటర్న్షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని. ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారన్నారు. ఇంటర్న్షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందనిజనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులన్నారు.మరిన్ని వివరాలు కొరకు 9676965949 సంప్రదించాలన్నారు.

పూర్తి సమాచారంతో అధికారులు రావాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ అసహనం

విశాలాంధ్ర-పాచిపెంట : మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో రావాలని తూతూ మంత్రంగా వస్తే సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఏమిటి సమాధానం చెబుతారని ఎంపీపీ బద్నాన ప్రమీల అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై ఎంపీపీ ప్రమీల అసహనం వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశాలు అంటే ఆశమాసి కాదని సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పి తీరాలని అన్నారు. మూడు నెలలకోసారి నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు కొంతమంది సభ్యులు సర్వసభ్య సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు హాజరైన అధికారులు హాజరు కాకపోవడం పై వేరుచుకుపడటంతో ఎంపీపీ ప్రమీల హాజరుకాని అధికారులపై కలెక్టర్కు సమాచారం అందిస్తామన్నారు. ముందుగా వ్యవసాయ శాఖపై వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు చదివి వినిపించారు గత ఏడాది కంటే ఈ ఏడాది అపరాల సాగు రెట్టింపు అయిందని అలాగే వాణిజ్య పంటలైన మొక్కజొన్న కూడా పెరిగిందని అన్నారు అనంతరం మండల పరిధిలో గోశాల కేటాయింపులపై ఎంపీపీ బి.ప్రమీల మండిపడ్డారు. గోసాలలు కేటాయింపులపై శుక్రవారం పాచిపెంట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు తెలియకుండా స్థానిక సర్పంచులు ఎటువంటి తీర్మానాలు చేయకుండా గ్రామాల్లో ఏవిధంగా గోశాలలు నిర్మాణం చేపడతారని అని ప్రశ్నించారు. అధికారులు నుండి స్పష్టమైన సమాధానం లేకపోవడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు మున్ముందు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టిన ప్రజా ప్రతినిధి తెలియపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అంతకుముందు శాఖల వారీగా నివేదికను వెల్లడించారు కొటికి పంట పంచాయతీ పరిధిలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను తొలగించాలని సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు కోరారు ఈసమావేశంలో వైస్ఎంపీపీ మీసాల నారాయణమ్మ ఎంపిడిఓ జనార్దన్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

12న జాతీయ యువజన దినోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం : జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమాన్ని ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి బి. రామ్ గోపాల్ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం కార్యక్రమాన్ని లయన్స్ కల్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న భారతదేశంలో జరపడం జరుగుతుందని, మన దేశ గొప్ప దార్శనికుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేశం అభివృద్ధికి యువత కీలకం అని వారి సృజనాత్మకత శక్తిని గుర్తించడానికి యువత ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అడ్డగోలు నియామకాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : ఉమ్మడి విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో (పార్వతీపురం మన్యం జిల్లాకు సంబందించిన) జరిగిన అడ్డగోలు నియామకాలు రద్దు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖలో తాత్కాలిక పద్ధతిలో మెడికల్ ఆఫీసర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్, సీనియర్ డిఆర్-టిబి, టిబి-హెచ్ఐవి సూపర్ వైజర్, అకౌంటెంట్ ఐదు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసారన్నారు. ఐతే నియామకాల్లో ఎటువంటి రిజర్వేషన్ పాటించలేదన్నారు. ఇది ఎస్సీ, ఎస్టీలకు జరిగిన అన్యాయం అన్నారు. నియామక ప్రక్రియలో పాటించాల్సిన నియమ, నిబంధనలు పాటించలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణమే ఈ నియామకాలు రద్దు చేయాలని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి, రిజర్వేషన్ ఇచ్చి పారదర్శకంగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

12న నవోదయ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : ఈనెల 12న పి.ఆర్.టి.యు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నవోదయ పరీక్షలను అరకులోయ గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి గెన్ను, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్లు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పరీక్షలు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంటుందని నవోదయ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఈ మోడల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

చదువు మానేసిన అమ్మాయిలకు కిశోర వికాసం

విశాలాంధ్ర-గంగవరం : ఇంటి వద్ద ఉంటున్న 11-14, 15-18 వయసుగల ఆడపిల్లలకు, వారి తల్లిదండ్రులకు కిశోర వికాసం కార్యక్రమం సిడిపిఓ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని ఐసిడిఎస్‌సిడి పిఓ లక్ష్మి అన్నారు. కారణాలవల్ల మీ పిల్లలు చదువు మాని వేశారు. దానికి గల కారణాలు తెలుసుకొని వారికి చదువు కొనసాగించాలని తల్లిదండ్రులకు తహసిల్దార్ సిహెచ్ శ్రీనివాస రావు సూచించారు. పదో తరగతి ఆపైన చదివిన వారికి వాళ్లకు ఏరంగంలో ఆసక్తి ఉందో తెలుసుకుని వారి ఇష్టం మేరకు ఆయా రంగాలలో శిక్షణ ఇప్పించాలన్నారు. టైలరింగ్, కంప్యూటర్ వంటి వాటికి ఇప్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఈ సందర్భంగా డాక్టర్ చేత హెల్త్ చెకప్స్ కూడా చేయించడం జరిగిందని సిడిపిఓ లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీజీ రామకృష్ణ, ఎంఈ ఓ మల్లేశ్వరరావు, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రాంబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఎంకేఎస్‌లు, వెలుగు సీసీలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాబోవు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కుని నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలలో భోగభాగ్యాలను అందించే భోగి మంటలు వేశారు. రంగవల్లులు, క్రీడ పోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి కొత్తవలస, ద్వితీయ బహుమతి డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. మొదటి బహుమతి విజేతలకు 5000 రూపాయలు ద్వితీయ బహుమతి విజేతకు 3000 రూపాయలు బహుమతిగా అందించారు. రంగవల్లుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్‌తోపాటు నృత్యాలు, క్రీడా రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసపాత్రుడు, డాక్టర్ రమణ, డాక్టర్ కెజియా, కే లీలాపావని, జి.జగదీష్‌బాబు, ఎం.నాగేంద్రబాబు, కే శివరాం కుమార్, టీ జగత్‌రాయి, ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

హుకుంపేట : మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య

కేంద్రంలో సంక్రాంతి వేడుకలు శుక్రవారం వైద్య సిబ్బంది సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జమాల్ భాష మాట్లాడుతూ నిత్యం రోగుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందించే విషయంలో విధులలో ఉంటూ సిబ్బందిని సంబరాలు వేడుకల ద్వారా మానసిక ఉల్లాసాన్ని సంతోషాన్ని పొందుకోవడానికి దోహదపడుతుందనీ ఆయన అన్నారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పీహెచ్ లోని సిబ్బందితో కలిసి సంబరలు నిర్వహించడం ఎంతో ఆనంద దాయకమన్నారు. సంక్రాంతి వేడుకలు సిబ్బంది వాళ్ల స్వగృహ గ్రామలలో పండుగలు పాల్గొంటారని ముందుగానే పీహెచ్ సిబ్బందితో కలిసి ముగ్గులువేసి, భోగిమంటలు, ఏర్పాటుచేసి సిబ్బందితో కలిసి సంబరాలు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని ఆదివాసి మహిళా సంఘం, గిరిజన సంఘ ఆధ్వర్యంలో, 13 14 15, తేదీల్లో ముగ్గుల పోటీ, దింసా, కూర్చి, ఆట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు, మండల కేంద్రంలోని ఆటలు పోటీలో పాల్గొ నవలసిందిగా వారు కోరారు. సంక్రాంతి వేడుకలు సందర్భంగా గిరిజన సంస్కృతి సంప్రదాయా లతో ఆటపాటలతో సంతోషంగా నిర్వహించే పండుగకు వారి యొక్క కలనైపుల్యాన్ని, ప్రదర్శించి బహు మతులు గెలుపొందాలని వారు కోరారు, ఈ ఆటలు పోటీల లో ప్రథమ, ద్రుతీయ, తృతీయ బహుమతులు బహుకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు, ఈ యొక్క ఆసక్తి ఉన్నవారు ఈ దిగువ పేర్కొన్న నెంబర్లకు 7569390747 సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళా సంఘం గిరిజన సంఘం జిల్లా నాయకురాలు ఎస్ హైమావతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస : మండలంలోని పెదమేరంగి కూడలిలో గల

తిరుమల సాయి హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం సంక్రాతి సంబరాలు అంబరాన్నంటేలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గంగిరెద్దులు, హరిదాసు వేషదారణ, హిడింబి రాక్షసులు, మహిళలతో కోళాటం, ఎద్దుల బండ్లు, ఫైర్ జంప్ మొదలైన వేశాధారణలతో విన్యాసాలతో విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల సాయి హైస్కూల్ అకాడమిక్ మోనటరింగ్ కోఆర్డినేటర్ రౌతు వెంకటరమణ మాట్లాడుతూ అంతరించిపోతున్న సాంప్రదాయలను విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేయడం కోసమే ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి : తెలుగు లోగిళ్లలో సందడిని తెచ్చే పర్వదినం సంక్రాంతి అని ఉపాధ్యాయుడు ముర్ల వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కులాలకు అతీతంగా ప్రతి కుటుంబం పిల్లాపాపలు, ఆడామగా, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా సంతోషంగా గడిపే సమయం రానే వచ్చిందన్నారు. ఎక్కడెక్కడో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు, ఉద్యోగులు, విద్యావంతులు, తమ తమ స్వగ్రామాలకు చేరి, కుటుంబ సభ్యులతో సంతోషంతో గడిపే మధురమైన క్షణాలను ఇచ్చే పెద్ద పండగ సంక్రాంతి అన్నారు. ఇంటింటా పిండి వంటలు, ఊరూరా రామ భజనలు, డూడూ బసవన్నల(గంగిరెద్దుల) సందడి, ఎటుచూసినా పిల్లల కేరింతలు, ఆడపడుచులు, అక్కా చెల్లెళ్ళ ఆట పాటలు, భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా మహిళల చీరకట్టు, మగవారి పంచెకట్టు, యువతుల సాంప్రదాయ ఓణీ అలంకరణలతో గ్రామాల్లో సంక్రాంతి సందడి కనిపిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పర్వదిన సంతోషంలో మునిగి తేలియాడే మధురమైన అనుభూతులను నింపే సమయం పండగ నాటికి ముందే తెలుగు లేగిళ్లలో వచ్చి చేరిందన్నారు. ఇటువంటి మధురానుభూతులను ఇచ్చే సంక్రాంతి పర్వదినం ప్రతి ఇంట సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని కోరు కుంటున్నానన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని భోగి మంటలు, కోడి పందాలు, ఇతర సంతోషకరమైన క్రీడలతో ప్రతి ఒక్కరూ సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పాచిపెంట : మండలంలో గల ఏడవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బి.అనంతలక్ష్మీతో పాటు సూపర్వైజర్లు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలు ప్రాంగణంలో రంగవల్లులు తోపాటు భోగి మటలను వేసి అంగన్వాడి కేంద్రాల్లో గల పిల్లలకు సంక్రాంతి పండుగ

విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు కేరింతలతో ఆటపాటలతో అంగన్వాడీ కేంద్రాలు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి.

చింతపల్లి : తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబరాలకు తెలుగు లోగిళ్లు ముస్తాబయ్యాయి. ఇప్పటికే గ్రామాలలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఇదే క్రమంలో సాంప్రదాయ కోడిపందాలకు పందెం కోళ్ళు "మేము సైతం" సై అంటున్నాయి. పందెం రాయుళ్లు కోడిపుంజులను పోటీలకు రెడీ చేస్తున్నారు. ఇప్పటికే జాతి కోడి పుంజులను కొనుగోలు చేసి వాటికి బలమైన ఆహారం అందించడంతోపాటు పందాలకు తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి పర్వదినంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే కోడిపందాలకు గ్రామ గ్రామాన పందెం కోళ్ళు దర్శనమిస్తున్నాయి.

పాడేరు : భారతదేశం అంతటా ప్రస్తుతం పంట కోత కాలాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని, మకర సంక్రాంతి, దక్షిణాన పొంగల్ మరియు ఇతర ప్రాంతాలలో లోహ్రీ, బిహు లేదా బైసాఖీ వంటి వివిధ పేర్లతో జరుపుకునే ఈ పండుగలో బాదం తరహా పోషకాహారాన్ని భాగం చేయాల్సిందిగా మ్యాక్స్ హెల్త్‌కేర్, డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ ఫిట్‌నెస్ మాస్టర్, పిలేట్స్ బోధకురాలు యాస్మిన్ కరాచీవాలా, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి పిలుపునిచ్చారు. కాలిఫోర్నియా ఆల్మండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అత్యంత ప్రజాదరణ పొందిన బాదం అయిన కాలిఫోర్నియా బాదంలను చేర్చడం ద్వారా పండుగ విందుకు ఆరోగ్యకరమైన మలుపును అందిద్దామన్నారు. డ్రైఫ్రూట్స్ రాజుగా, కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఆహార ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు సహా 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయని, ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయన్నారు. భారతదేశంలో మధుమేహం, అధిక కొలెస్ట్రాల్ ఊబకాయం వంటి జీవనశైలి వ్యాధుల ప్రాబల్యం పెరుగుతున్నందున ఆహార ఎంపికల పట్ల జాగ్రత్త వహించడం కూడా ముఖ్యం. కాలిఫోర్నియా బాదంలను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల బరువు నిర్వహణకు కూడా తోడ్పడుతుందన్నారు. వాటి అధిక ఫైబర్ కంటెంట్ తో ఇది సాధ్యమవుతుందని, విటమిన్ ఈ, ఇనుము, మెగ్నీషియం, ఫైబర్, ప్రోటీన్ మరియు జింక్‌తో సమృద్ధిగా ఉన్న బాదం గుండె ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, బరువు నిర్వహణ మరియు మొత్తం శ్రేయస్సుకు మద్దతు ఇస్తుంది. అవి రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతా యన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ - నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఐసిఎంఆర్-ఎన్ఐఎన్) ఇటీవల ప్రచురించిన భారతీయుల ఆహార మార్గదర్శకాలు బాదంను మంచి ఆరోగ్యం కోసం ప్రతిరోజూ తినగల పోషకమైన గింజగా బాదమును గుర్తించాయని చెప్పారు.

పార్వతీపురం టౌన్ : జిల్లాలో సంక్రాంతి సంబరాలను ఈ

నెల 11, 12 తేదీల్లో పార్వతీపురంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సంక్రాంతి సంబరాలు నిర్వహణ పట్ల శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు, ఆటలు, గాలి పటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు శని ఆదివారాల్లో నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని, 11 గంటలకు గాలిపటాల పోటీలు, మధ్యాహ్నం 4 గంటల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, స్థానిక కళాకారులతో జానపద, శాస్త్రీయ నృత్యాలు, వివిధ శాఖల ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. 12వ తేదీ ఆదివారం వివిధ శాఖల ప్రదర్శనలు, చాయా చిత్ర ప్రదర్శన, చిన్నారులు క్రీడలు, ఆహార ప్రదర్శన శాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై. సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి టి. కనకదుర్గ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎండి గయాజుద్దీన్, విద్యా శాఖ ఏడి ఎంఇ రమాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్: సంక్రాంతి పర్వదినం హిందూవుల

సాంప్రదాయ పండగ అని స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు అన్నారు.శుక్రవారం కళాశాలలో ముందుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.భోగి మంటలు వేసి సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్ తో పాటు ఇతర సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి ప్రత్యేకతను చాటి చెప్పారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందువుల యొక్క పవిత్రమైన పండగ సంక్రాంతి అని రైతులు పండించిన పంటలతో నూతన సంవత్సరంలో ఈ పండగను ఆనందోత్సవాలతో జరుపుకోవడం జరుగుతుంద న్నారు. ప్రతి ఒక్కరూ వారి ఈర్ష్య భావాలను పక్కన పెట్టి సోదర భావంతో అందరూ మెలిగి సంక్రాంతి యొక్క ప్రత్యేకతను చాటి చెప్పాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కనుల పండుగగా ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీరామగిరి శ్రీ సుందర సీతారామచంద్రస్వామి వారి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకునీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనానికి విఆర్ పురం ఎస్సై సంతోష్ కుమార్ కూనవరం ఎస్ఐ లతాశ్రీ పూజా కార్యక్రమంలో పాల్గొనీ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధులలో మంగళ వాయిద్యాలతో భక్తజనుల సందోహం మధ్య ఊరేగింపుగా తీసుకొని వచ్చారు గ్రామ ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ముక్కోటి ఉత్సవ చైర్మన్ సుదర్శన్ మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు గ్రామస్తులు సత్యనారాయణ కమ్మచిచ్చు సత్యనారాయణ గుండెపూడి.లక్ష్మణరావు ఆత్మకూరు కాంతారావు నాల్లారపు చంద్రరావు దారోగి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరు పీసాపై వీడని చిక్కుముడి

కోరం లేక నాల్గోసారి కూడా వాయిదానే...
ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-దేవీపట్నం : రాజకీయ రంగు పులుము కున్న ఆ గ్రామంలో పీసా చట్టం ఎన్నికలు నిర్వహించటం అధికారులకు కత్తిమీద సాములా మారింది. దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ నాల్గో సారి కూడా వాయిదా పడింది.ఎలా అయినా ఆ పదవిని ఛేజిక్కించుకోవాలని అధికార తెలుగుదేశం పార్టీ గట్టి ప్రయత్నాలు చేపడుతూ మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి ని రంగంలోకి దింపగా నాడు సుమారు 120మంది పైబడి హాజరైన గ్రామసభ కు కోరం లేదని వైసిపీ కి చెందిన సర్పంచ్ ముందే వాయిదా ఫలితాన్ని ముందే ప్రకటించటం దీని వెనక దురుద్దేశ్యాన్ని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. తొలి సమావేశం నుంచి నాల్గో సమావేశం వరకు జనం బాగానే హాజరు అవుతూ వస్తున్నారు.పార్టీలకు అతీతంగా బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. వైసిపీ హయాంలో జరిగిన అవకతవకలు కప్పిపుచ్చేందుకు తమకు అనుకూలమైన వ్యక్తులను ఆ పదవిలో కూర్చోపెట్టాలనేది ఒక వర్గం గట్టి ప్రయత్నం గా పలువురు గుసగుసలాడుకుంటున్నారు. దీనిపై ప్రజలు విసిగెత్తి పోయారు. ఎన్నికల నిర్వహణ అధికారులు కూడా సర్పంచ్ చెప్పినట్టు ఆడుతున్నారని విమర్శలు విన్పిస్తున్నాయి. అధికారులే ఏదొక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పూడిపల్లి పీసా గ్రామసభ ఏకగ్రీవం...

విశాలాంధ్ర-దేవిపట్నం : మండలంలోని పూడిపల్లి పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన శుక్రవారం నాడు నిర్వహించిన పిసా గ్రామసభ ఏకగ్రీవంగా జరిగింది. నేలకోట, గండికోట, గొందూరు గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేలకోట గ్రామానికి చెందిన చెదల నాగిరెడ్డి ఉపాదక్షులుగా గండికోట గ్రామానికి చెందిన పాలేపు స్వామి దొర కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టేందుకు సమిష్టి కృషి అవసరం

ఎంపీడీవో శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ సిడిపిఓ జి వి రమణి, ఎంఈఓ పనసల ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సచివాలయ మహిళా సంరక్షణ అధికారినిలతో బాల్యవివాహాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో మహిళా సంరక్షణ అధికారినిల సహకారంతో గిరిజసులు, పాఠశాల, కళాశాలల విద్యార్థినిలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో చిన్న వయస్సులోనే వివాహం జరిగినా, గర్భం దాల్చడం వంటివి జరిగితే సంబంధిత ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తను సస్పెండ్ చేయమని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. ఐసిడిఎస్ సిడిపిఓ రమణి మాట్లాడుతూ బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ ఏసిడిపిఓ రామలక్ష్మి, భాల్యవివాహాల నిరోధక కమిటీ సభ్యులు కాగి వెంకయ్యమ్మ, పనసల చిట్టిబాబు, వై సాయి పంతులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మెప్మాలో... హంఫట్... ఎక్కువే..!

కౌన్సిల్ సమావేశంలో అవినీతిపై కౌన్సిలర్లు నిలదీత

విశాలాంధ్ర-పాలకొండ : పట్టణ పేద మహిళలలో వెలుగులు నింపాల్సిన మెప్మా పట్టణ పేద వర్గాలలో చీకట్లు నింపుతున్నాయి కోట్లాది రూపాయలలో లావాదేవీలు జరుగుతుండడంతో కొంతమంది సిబ్బంది అధికారులు అండదండలతో అవినీతికి పాల్పడుతున్నారు సాక్షాత్తు పాలకొండ నగర పంచాయతీ సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్స్ అందరూ మెప్మా అవినీతిని వెలుగులోకి తీసుకొని పచ్చారు గతంలో మెప్మా అవినీతిపైపలు పత్రికల్లో పచ్చిన అధికారు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం లేదు అని ఇంత జరుగుతున్నా మెప్మా సీఎంఎం కృష్ణారావు ఎటువంటి సమాధానం చెప్పకపోవడంతో కనీసం కౌన్సిల్ సమావేశానికి కూడా రాకపోవడం చూస్తూ ఉంటే అవినీతికి ప్రధాన కారకుడుగా చెప్పవచ్చని కౌన్సిలర్స్ సమావేశంలో ప్రస్తావన తీసుకుని వచ్చారు నగర పంచాయతీ కమిషనర్ ఎస్ సర్వేశ్వరరావు సైతం తమకు సంబంధం లేనట్లు వ్యవహరించడం సరికాదని సమావేశంలో కౌన్సిలర్స్ నిలదీశారు నగర పంచాయతీలో మెప్మా విభాగం ఒక భాగం అని అయినప్పటికీ, అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదని ఆరోపణలు బహిరంగంగానే విమర్శించారు రుణాలు మంజూరులో డ్వాక్రా సంఘాల మహిళల నుంచి రుణాలు మంజూరు సమయంలో ముడుపులు దండీగా వసూళ్లు చేస్తున్నట్లు కౌన్సిలర్స్ దృష్టికి పలువురు మహిళలు మహిళ సంఘాల సభ్యులు తీసుకువచ్చారు అని ఈ కారణంగానే కౌన్సిలర్ వెలమల మన్మధరావు కోడెం విజయ్ కుమార్ తుమ్మల లక్ష్మణరావు కిల్లారి మోహన్రావు వీరితో పాటు మరికొంతమంది కౌన్సిలర్స్ ఈనెల 9వ తేదీన జరిగిన నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో తీవ్ర స్థాయిలో మెప్మా కృష్ణారావు పై మరియు సిబ్బందిపై ధ్వజమెత్తారు. అసలు పాలకొండ మెప్మాలో ఏమి జరుగుతుంది. పాలకొండ పట్టణ పరిధిలో 712 డ్వాక్రా సంఘాలు ఉన్నాయి ఈ సంఘాలలో మొత్తం సభ్యుల సంఖ్య చూస్తే 7వేల700,57 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు సంఘాలు వ్యాపార మరియు,మహిళల సాధికారత కోసం ప్రభుత్వం విరివిగా.వివిధ బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేస్తుంటుంది ఈ రుణాలు మంజూరు సమయములో ఒక్కొక్క గ్రూపు నుంచి మూడు వేల నుండి 5వేల వరకు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు బోగట్ట సంతోషం పేరిట ఈ వసూళ్లు తీసుకుంటున్నట్లు చాలామంది మహిళలు కౌన్సిలర్లు దృష్టికి తీసుకువచ్చారు ఇక్కడ నుంచి ఈ వాటాలు స్థానిక మెప్మా అధికారి కృష్ణారావు నుంచి కమిషనర్ సామంచి సర్వేశ్వరరావుకు ఆ శాఖ జిల్లా అధికారి జీవి చిట్టి రాజుకు సైతం చేరవేస్తున్నట్లు మహిళా సంఘాలే చెప్తున్నారు ఇదే అంశంపై ఉన్నత అధికారులు చొరవచూపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ మెప్మా అవినీతిపై పిడి జీవి చిట్టి రాజు వద్ద పాలకొండ న్యూస్ ప్రస్తావించగా ఏవిధమైన అవినీతి జరిగితే దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటానని అన్నారు పాలకొండ మెప్మాలో జరుగుతున్న అవినీతిలో తమకు వాటాలు ఇస్తున్నారు అనేది అవాస్తము అని అన్నారు అవినీతి నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానన్నారు...ఇదే అంశంపై స్థానిక మెప్మా అధికారి కృష్ణారావు వద్ద ప్రస్తావించగా రుణాలు మంజూరు అవుతున్నప్పుడు సభ్యులు ఆనందంతో సిబ్బందికి ఇచ్చి ఉండవచ్చు ఏమో అన్నారు ఇక నుంచి ఇవి కూడా తీసుకోవద్దని మందలిస్తానని బదిలించారు.

చింతపల్లిలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య

పండుగ సందర్భంగా రహదారికి ఇరువైపులా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో ఇబ్బంది పడుతున్న ఆర్టీసీ సర్వీసులు

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రధాన రహదారికి ఇరువైపులా ఆటోలు, ద్విచక్ర వాహనాలు అడ్డంగా నిలపడంతో స్థానిక పాత బస్టాండ్ కూడలిలో, అదేవిధంగా హనుమాన్ కూడలి నుంచి సంత మార్కెట్ వరకు ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. కొంతమంది వ్యాపారస్తులు రోడ్డు మీదకు సరుకులను పెట్టడం ఒక సమస్య అయితే, ఒకవైపు ద్విచక్ర వాహనాలు మరోవైపు ఆటోలు నిలుపుతూ వాహనదారులు ఇతర వాహనాలకు, పాదాచారులకు ఇబ్బంది కలిగించే విధంగా ట్రాఫిక్ సమస్య తయారయింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన వేలాదిమంది ప్రజలు బట్టలు, నిత్యవసర సరుకులు, ఇతర వస్తువుల కొనుగోలు నిమిత్తం బుధ, గురు, శుక్రవారాలలో చింతపల్లికి తరలి రావడంతో చింతపల్లి వారపు సంతను, తీర్థ మహోత్సవాన్ని తలపిస్తూ ప్రధాన రహదారి ప్రజలతో కిటకిటలాడింది. ఈ క్రమంలోనే స్థానిక పాత బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులు తిరిగే ప్రాంతంలో కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు అడ్డంగా నిలవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంక్రాంతి పర్వదినం పూర్తయ్యే వరకు ఈ పరిస్థితి ఇలానే కొనసాగుతుందని, దీనివలన ప్రమాదాలు చోటుకు చేసుకునే పరిస్థితి ఉందని, పోలీసులు ట్రాఫిక్ సమస్యను నిరోధించడంతోపాటు, వేగంగా నడిపే ద్విచక్ర వాహనదారులను నియంత్రించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జగదీశ్వరి

విశాలాంధ్ర-కొమరాడ : రాష్ట్రం గత ప్రభుత్వంలో 30 సంవత్సరాల వెనుకబాటుకు గురైందని కుటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం కిరెండు కల్లుల రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం మండలంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, గోశాలలో ప్రారంభోత్సవాలు పాల్గొన్నారు. ముందుగా మండలంలోని చోళ పదం, గుమడ, దేవుకొన, పాలెం గ్రామాల్లో రూ. 15 లక్షల రూపాయల 400 మీటర్ల చేపట్టిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం పుడేసు పంచాయతీ లంజనుండి గూనకల్లు వరకు గల 2 కిలోమీటర్ల రహదారి రూ .1.కోటి 80 లక్షల తో పనులను శంకుస్థాపన చేశారు పుడేసు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు చేపట్టిన 16 గోశాలలు రూ. 20.00 లక్షలతో ప్రారంభించారు. మండలం పర్యటన లో భాగంగా పార్వతీపురం నుండి కునేరు అంతరరాష్ట్ర రహదారి పనులను పరిశీలించారు. కునేరు, చోళ్ళపదం, ఇందిరానగర్, వద్ద గోతులు పరిశీలించి, రహదారులు, భవనాలు శాఖ ఈఈ తో చరవానితో మాట్లాడే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరాలైన రహదారి మంచినీటి విద్యా వైద్యం వందు సదుపాయాలను ప్రతిఒక్కరికి కల్పించేందుకు ప్రత్యేకశ్రద్ధ వహిస్తుందని అన్నారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో రహదారులు లేకపోవడంతో గిరిజన ప్రజలు వైద్యంకోసం డోలిమోహతలతో రావలసిన దయనీయ పరిస్థితి కూటమి ప్రభుత్వం స్వస్తి చెబుతుందని తెలిపారు. భవిష్యత్తులో మెరీనా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేస్తూ దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తూర్పు తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్‌పాత్రుడు గులిపిల్లి సుదర్శన్ రావు, రైతు ఆరుకు పార్లమెంట్ అధ్యక్షులు దేవకోటి వెంకటనాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్‌రావు, పి వెంకట నాయుడు, కృష్ణ బాబు, జనసేన నాయకులు కత్రిక మల్లేష్ కూటమి ఎంపీడీవో ఎం మల్లికార్జునరావు పంచాయతీ డి ఈ అధికారి పి శంకర్ రావు పంచాయతీరాజ్ ఏఈ పెద్దింటి కనీసం బాబు విస్తర్ల అధికారి ఎం ఎం రాధాకృష్ణ ఏపీవో బాలకృష్ణ కూటమి నాయకులు కార్యకర్తలు పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వితరణ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలోని ఇటీవల మరణించిన అల్లాడి కళ్యాణి అంబేద్కర్ కాలనీ వారి కుంటుంబని కి ఆర్థిక సహాయంగా జామల్ ఖాన్ ట్రస్ట్ సభ్యులు 3000 రూపాయలు సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ విలీనమండలాల్లో ఏ నిరుపేద చనిపోయిన జమాల్ ఖాన్ ముందు ఉండి సహాయం చేయడం చాలా గొప్ప విషయం అని కొనియాడారు. చేసిన సహాయంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, అసంటి శ్రీను.ముత్యాల శంకర్.ముత్యాల జలబాబు. మల్లాడి శేఖర్ శాస్త్రి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డిఎం&హెచ్ఓను మర్యాదపూర్వకంగా కలిసిన వైద్యులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మన్యం జిల్లా డిఎం&హెచ్ఓ డాక్టర్ ఎస్. భాస్కరరావును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ యాళ్ళ వివేక్, రిటైర్డ్ డిప్యూటీ డిఎం&హెచ్ఓ డాక్టర్ ప్రభాకర్ రావు, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ భోగి ఈశ్వరరావు, వారి సిబ్బంది శుక్రవారం ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎం&హెచ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పార్వతీపురంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. డాక్టర్ యాళ్ళ వివేక్ మాట్లాడుతూ పార్వతీపురంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చాలా యాక్టివ్ గా పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కోవిడ్ మహమ్మారి లాంటి జబ్బులకు మా సంస్థ సహాయ సహకారాలు అందించిందని అన్నారు.

ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బెలగాం/గుమ్మలక్ష్మీపురం : ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యాధికారులను వైద్య సిబ్బందిని ఆదేశించారు. తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. సిబ్బంది హాజరు నమోదు పరిశీలించి పిహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల చికిత్సా వివరాలు ఓపి, ఐపి రికార్డులు పరిశీలించారు. మందులు లభ్యత, అత్యవసర చికిత్సకు ప్రాథమికంగా అవసరమైన మందులు, వైద్య పరికరాల పనితీరు, కుక్క, పాము కాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య స్థితి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో జ్వర నిర్ధారణ పరీక్షలు, నివేదికలపై ఆరా తీశారు. పిహెచ్సీలో సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం డాక్టర్ భాస్కరరావు పలు ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష జరిపారు. రక్తహీనత నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలు ఆరోగ్య ఆరోగ్య శ్రేయస్సుకు సమిష్టి కృషి చేయాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలన్నారు. అక్కడ ఫీడర్ అంబులెన్స్ ను పరిశీలించి వాటి సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, డిఎస్ఓ శంకర్, వైద్యాధికారులు డా. బుద్దేశ్వరరావు, డా. అభిలాష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.